# <u>చైనా కు ఉపరాష్ట్రపతి అధికార పర్యటన</u>

జూన్ 20, 2014

చైనా ఉపరాష్ట్రపతి ఆహ్వానము మేరకు , భారత ఉపరాష్ట్రపతి గౌ. ఏం హమీద్ అన్సారీ జూన్ 26-30 లలో చైనా లో అధికార పర్యటన చేయనున్నారు.

జూన్ 30 , 2014 ఉపరాష్ట్రపతి తన సహచరుడు చైనా ఉపరాష్ట్రపతి లీ యూయాయంచవో తో బీజింగ్ లో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు మరియు చైనా రాష్ట్రపతి క్సీ జింపింగ్ ను వెళ్ళి కలుస్తారు.  ఆయన క్సియన్ ప్రాంతము కూడా సందర్శించి అక్కడ శంక్షి ప్రావిన్స్ నాయకులను కలుస్తారు.

జూన్ 28-29 న బీజింగ్ లో జరగనున్న   'పంచ్ శీల్' 60 వ వార్షికోత్సవ కార్యక్రమములలో ఆయన పాల్గొంటారు.

భారత్-చైనా స్నేహపూర్వక రాకపోకల సంవత్సరమైన ఈ సంవత్సరములో జరుగుతున్న ఈ ఉపరాష్ట్రపతి పర్యటన , భారత్-చైనా ల మధ్య వున్న వ్యూహాత్మక మరియు సహకార భాగస్వామ్యమును మరింత బలోపేతం చేయగలదు.

న్యూ ఢిల్లీ
జూన్ 20, 2014